బస్సుదిగిన తర్వాత రోడ్డు దాటుతుండగా లైట్లులేని జీపు వేగంగా వచ్చి యాక్సిడెంటు చేసిందట. రామారావుగారికి బలమైన దెబ్బలు తగిలినాయట. స్పృహతప్పి కదలలేని పరిస్థితిలో-అప్పుడే అటుగా వస్తున్న ఆటో డ్రైవరు సహాయంతో హాస్పిటలుకు పోవాలని బయలుదేరింది ఆ అమ్మాయి. పాపం ఆ అమ్మాయి ఏడుస్తూ వివరించింది విషయం.

చటుక్కున ఆటోలోకి వంగి చెయ్యిపట్టుకొని చూశాను. ప్రాణం ఎపుడో అనంతవాయువులో కలిసిపోయింద. పది నిమిషాల క్రింద నవ్వుతూ బస్సు దిగిన ఎథీస్ట్ రామారావుగారి మృతదేహం చూసి మూగబాధ కన్నీరు రూపం దాల్చింది. ★

---

# గ్రహింపు

## సీతాసుశీల



సాయంత్రం ఏడు గంట లయింది.

ఏటి ఒడ్డున అదే స్థానంలో కూర్చున్నావు. ప్రతి రోజూ వలె. ఏటి ఒడ్డున శ్మశానాన అటు మూల కల పూరింటి కేసి చూస్తున్నావు ఎప్పటివలె. మామూలుగానే "ఆమె" గురించి ఆలోచిస్తున్నావు.

మరి కొంతసేపటికి చేతిన కుండతో ఆమె వస్తుంది నీ ముందుగానే మెట్లు దిగి. కుండతో నీళ్ళు ముంచుకొని. చంకలో పెట్టుకొని. మెట్లెక్కి నీ ముందుగానె నడిచిపోతుంది నిశ్శబ్దంగా. ఇవ్వాళ కూడా అంతే. నీళ్ళతో ఆమె వెళ్ళిపోతుంది... కొద్ది సేపటికి కనుమరుగైంది.

ఆ తర్వాత ఏం జరుగుతుందో కూడా నీకు తెలుసు. ఇంకొద్ది సేపటికి వాడు. 'ఆమె' మొగుడు. నీ వూహ ప్రకారం యాభై ఏళ్ళ పైబడినవాడు. తూలుతూ బూతుపాట పాడుకుంటూ వస్తాడు. ఇంట్లోకి పోయి 'ఆమె'ను చితక బాదుతాడు. ఆ దెబ్బలూ. ఆమె ఏడుపు నీకు వినపడతాయి. అదే జరిగింది ఇప్పుడు కూడా. అన్నట్లు ఆమె వయసు ఎట్టి పరిస్థితులలోనూ యిరవైకు మించదని నీ ఖచ్చితమైన అభిప్రాయం.

మగవాళ్ళ ఆధిక్యతమీద. ఆడవాళ్ళ అసహాయత మీద నీ కంతులేని కోపం వస్తుంది. వచ్చింది కూడా ఎప్పటివలె.

నెలజీతం మొత్తం మీ అక్కయ్య చేతిలో పోసి. భర్త ఏమీ అనుకోడులే అనుకొని అందులోంచి ఒక్క జాకెట్టు గుడ్డను సొంతంగా కొనుక్కున్నందుకు రెండుకాళ్ళ జంతువని. పిచ్చి


# రు. 70,000 లు గెలవండి!

* ఆల్ కరెక్టు : రు. 40,000
* 1 తప్పు : రు. 15,000
* మొదటి 3 పదములు కరెక్టు రు. 15,000

* ప్రవేశ రుసుము : 1 కూపను రు. 1/—; 10 కూపన్లు రు. 6/— "6 క్లూలు మాత్రమే!!!" "పోటీ నెం. 3"
* ముగింపు : 5-5-78; ఏజంట్లకు ముగింపు : 8-5-78. సొల్యూషన్ 13-5-78 (ఆంధ్రజ్యోతి డైలీలో)


ప్రత్యేక బహుమతులు : అందరికంటె ఎక్కువ కూపన్లు పంపువారికి రూ. 2000/- మరియు ప్రథమ విజేతలకు (ఎంతమందైనా) ఒక్కొక్కరికి రూ. 1,000/- ప్రత్యేక బహుమతులు ఇవ్వబడును.

ఆధారములు : 1) కాఫీ గింజలు పండించు రాష్ట్రము- కర్ణాటక / తమిళనాడు / కేరళ. 2) టెలివిజన్ కేంద్రంగల పట్టణము- ఢిల్లీ/బొంబాయి/కలకత్తా/మద్రాసు. 3) ఓడ రేవు గల స్థలము—విశాఖపట్టణము/కొచ్చిన్/బొంబాయి/కలకత్తా. 4) ఈయన జైలులో ఉండి కొన్ని రచనలు రచించిన రచయిత—నెహ్రూ/గాంధీ/మార్కోపోలో/మొరార్జీ దేశాయి. 5) ఈ చిత్రమునకు "చక్రవర్తి" సంగీత దర్శకత్వం వహించెను—ఖైదీ కాళిదాసు/మా ఇద్దరి కథ/చరిత్ర హీనులు/జీవనతీరాలు/ఈతరం మనిషి. 6) కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వెలువడిన చిత్రం—కల్పన/అడవిరాముడు/ప్రేమలేఖలు/అమరదీపం/అర్ధాంగి.

నియమ—నిబంధనలు :—1) తెల్లకాగితముపై మీరు కోరుకున్న పదములు వరుసగా వ్రాసి పంపండి. 2) ప్రవేశ రుసుము బ్యాంకు డ్రాఫ్టు/మనియార్డరు/క్రాసుచేయని I.P.O./క్యాషు రశీదు ద్వారా పంపుతూ, M.O. రశీదు మీ కూపన్లతో జతపర్చండి. 3) విజేతల లిస్టుకొరకు 0-50 పై॥ స్టాంపులు/క్యాషు రశీదు కూపన్లతో పంపవలెను. స్టాంపులు/క్యాషు రశీదు పంపనివారికి ఎంతమాత్రము విజేతల లిస్టు పంపబడదు. అంతేకాక ఈ విషయమై ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. 4) బ్యాంకులాకరులో సీలువేయబడిన "సొల్యూషన్" తో సరిపోలని ప్రతి పదము ఒక తప్పుగా లెక్కింపబడును. "సొల్యూషన్"తో సరిపోల్చబడిన కూపనుకు ఆల్ కరెక్టు బహుమతి ఇవ్వబడును. ఆల్ కరెక్టు ఏ ఒక్కరూ లేనప్పుడు ఆ బహుమతి మొత్తం ఒక తప్పు విజేతకు, ఒక తప్పు బహుమతి 2 తప్పుల విజేతకు ఇవ్వబడును. ఒకరి కంటె ఎక్కువ విజేతలున్నచో, బహుమతి సమానముగా పంచబడును. 5) మేనేజుమెంటువారిదే తుదినిర్ణయం. 6) మీ కూపన్లు, M.O/I.P.O/Bank Draft/Cash-Receipt ఈ క్రింది అడ్రసునకు పంపండి.

TRIMURTI ENTERPRISES (Regd) (P.o) MIHIJAM-815354 (Bihar)

గమనిక : 1) ఏజన్సీలకై త్వరపడండి. 2) "గెలవండి—నష్టము లేదు" స్కీములో చేరండి. 3) మా ఏజెంటు : శ్రీ ఎ. వి. వి. ప్రసాద్, పుండరీపురం. 5వ లైను. అరండల్ పేట, గుంటూరు (జిల్లా)



రాజమండ్రిలో ఆంధ్రకేసరి సెంటినరీ జూనియర్ కాలేజీ సమీపంలో ఒక మినీ థియేటర్ నిర్మాణానికై పునాదులు తీస్తుండగా ఇటీవల బయల్పడిన నంది విగ్రహం. ఇది 13వ శతాబ్దికి చెందినది కావచ్చునట. దీని సమీపంలో శివలింగంగాని, మండపంగాని వుండవచ్చునని భావిస్తున్నారు. ఈ ప్రాచీన నంది విగ్రహాన్ని చూడడానికి జనం తండోపతండాలుగా వస్తున్నారు.

మొద్దు అని నాగరికంగా మీ బావ మీ అక్కయ్యను తిట్లు తిట్టిన తిట్లు నీకు వినబడుతున్నాయి. మీ యింటి పక్క యు. డి. సి. నారాయణరావుగారు, కాని కట్నం లేకుండా ఆదర్శ వివాహం చేసుకున్న భార్యను, వుద్రేకంలో కలిసినప్పుడు పుట్టిన "ఆమె" బిడ్డను, బస్ స్టాండుకు చేతిన మోయలేని బరువుతో పంపి, ఆనక తను రిక్షామీద సిగరెట్ త్రాగుతూ పోయిన దృశ్యం సికగు పిస్తుంది. బట్టలకొట్టులోని గుమస్తా, ఏ ముండనో మరిగి, చేసుకున్న పెళ్ళాన్ని పుట్టింటికి పంపితే, చాలీచాలని స్థితిలోని ఆమె తల్లిదండ్రులు ఆర్నెల్లు తమ యింటిలో వుంచుకొని, ఇక వుంచుకొని పస్తులుంచలేక, నీ ఖర్మ ఎలావుంటే అలా జరుగుతుందను కొని, టిక్కెట్టుకొని పంపితే, ఆమె, మరి తన బిడ్డతో అర్ధరాత్రిన విజయవాడ స్టేషన్‌లో దిగి, అమాయకంగా తన యింటిదాకా దిగబెట్టమని నీ సహాయం కోరిన విషయాన్ని నీవు ఎప్పటికీ మర్చిపోలేవు- ఇలాంటివి ఎన్నో....యింకెన్నో.

నీ వయసు పద్దెనిమిదేనని, అనుభవం దృష్ట్యా నీవింకా పసివాడవేనని, నీ రక్తంలో వుద్రేకం వివేకంకంటే చాలా ఎక్కువని....యింకా నీవు గ్రహించలేదు.

"ఆమె" ఏడుపు విన్పిస్తుంది. ఈ మగవాళ్ళ గర్వాన్ని అణచందే ఆడవాళ్ళ స్థితి మెరుగు కాదనుకొని, చటుక్కున లేచి గబగబా స్టేషన్ వైపు నడిచావు. ట్రైనింగ్ యస్. ఐ. యింకా కఠినత్వం మనసును పూర్తిగా ఆక్రమించుకోలేదేమో. నీతో పాటు వచ్చాడు.... ఆమె యింటి తలుపు తట్టాడు - ఆమె మరింత బిగ్గరగా ఏడ్చింది. తన మొగుడును ఏమీ చెయ్యవద్దని కాళ్ళమీద పడింది. యస్. ఐ. ఏమీ విన్పించుకోకుండా వాడిని లాక్కెళ్లాడు. అక్కడే నించున్న నిన్ను అడిగింది "ఏం చేస్తారాయన్ని" అని. కసితో "ఉరి తీస్తారు" అని నీవు యింటికి వచ్చావు. సంతృప్తితో.

మరునాడు ఉదయమే నీకు తెల్సిన విషయం "'ఆమె వురి పోసుకొని చనిపోయిందని."

ఆ క్షణాన నీవు గ్రహించిన మరో విషయం "ఆడ, మగ సమానత్వం రావాలంటే కేవలం మగవాళ్ళ ఆధిక్యత తగ్గిపోవటమే సరిపోదని, ఆడవాళ్ళు తమ స్థితిని తెలుసుకొని ముందుకు రావాలని, వాళ్ళు తమంతట తాము తెలుసుకోలేకపోతే తెలియజెయ్యాలని, దేనికైనా ప్రతి ఒక్కరికి సరియైన విద్య అవసరమని...." ★

